‘చిగురాకుల పందిరి మీ సదనం!
చిరుగాలుల అలజడి మీ వదనం!
చిరకాలము నిలుచును మీ కథనం!

నాకు నవ్వొచ్చింది.

‘అదేమిటి వదినా, నీకు కవిత్వం కూడా వచ్చునని ఇన్నాళ్లూ నాకు తెలీదే! కొంపతీసి పిచ్చిగాని ఎత్తలేదుకదా!’

‘నీ కెలా తెలుస్తుంది సీతా, తెలీదు! వర్షం వచ్చినపుడు కొండ గుహయినా ఆశ్రయం ఇవ్వగలదు. ఎండొచ్చినపుడు అడవి చెట్టయినా నీడ యివ్వగలదు .... ఇలా చెయ్యగలమని కొండకీ, చెట్టుకీ తెలుస్తుందంటావా? .... ఇనుముతో చేసిన వంతెనకి తను రోజుకి వేలకొద్దీ మనుషుల్ని అట్నుంచి యిటు తర్లిస్తున్నానని తెలుసునంటావా? కర్రతో చేసిన పడవ ఎంతోమందిని ఆ ఒడ్డు నుంచి ఈ ఒడ్డు చేరుస్తున్నానని ఎరుగునంటావా? ....’

మాటాడుతుండగానే వదిన గొంతుక బొంగురుపోయింది.

‘ఏ పువ్వు అయినా, ఏ పండ్లు అయినా కొన్ని కాలాలలోనే లభిస్తాయి. వెన్నెల కయినా వెలుగు కయినా వేళ లున్నాయి. కాని అన్ని కాలాలలోనూ లభించేది ఒక్కటే ఉంది .... అది ....’

వదిన వెక్కివెక్కి ఏడుస్తూ నా ఒళ్లో తల

దాచుకొంది. పూర్తిగా సహజసిద్ధమైన, బొత్తిగా సామాన్యమైన గుణాల్ని చూసి ఈవిడెందుకు ఇంత విచలిత అవుతుందో అర్థంకాదు. ఏమిటో వీళ్ల తీరే అంత చిత్రమైన మనుషులు !

*　　　*　　　*

ఆరోజు ఎనిమిదో, ఎనిమిదిన్నరో అయి ఉంటుంది. నా వంటగదిలో నేను 'చుంయ్' మని చారు పోపులో మునిగిపోయి ఉన్నాను. వీధి గుమ్మంలో 'భోంయ్' మని కారాగడం గాని, మా జగన్నాథం కారు హారను 'పెమ్ పాం' అని వాయించడం గాని వాళ్ల డ్రైవరు 'ఆంయ్' అని తిరగబడ్డంగాని నే నెరుగను.

'అన్నయ్య క్యాంపు నుంచి వచ్చేసినట్టున్నాడు'.. అని వదిన ఓ కేకెట్టింది. చేతులు కడుక్కుని పై చెంగుతో తుడుచుకుంటూ వీధిలోకి వస్తున్నాను.

'ఇదుగో ఈ గదిలో పడుకోబెట్టండి' అంటున్నారు ఆయన.

'ఇదిగో ఇక్కడా .... ఒసే పద్మా నువ్వెళ్లి ఆ కిటికీ తలుపు తెరు. చూడు రంగా వెంటనే నువ్వు వెళ్లి సుబ్బారాయుడు డాక్టరుగార్ని నేను రమ్మన్నానని చెప్పి వెంటనే తీసుకురా .... ఏమోయ్ వెంకట్రమణా, నువ్వు పెరట్లోకెళ్లి మొహం కడుక్కో .... ఒసే కాంతం నువ్వు కాఫీలు కలుపు .... మీరలా లోపలికి వెళ్లండమ్మా .. .... ఏది, మీ అమ్మేదిరా? ఎంతసేపూ ఆ వంటింట్లో అఘోరిస్తుంది.... సీతా .... ఏమేవ్' ఏమీ అర్థమవక నేను నెమ్మదిగా ముందు కొచ్చాను.....

'చూడూ ఈవిడెవరో గుర్తుకొచ్చారా ?'

వస్తూనే నమస్కారం చేశాను. కూర్చోండన్నాను. ఎక్కడో ఎప్పుడో ఏదో పేరంటంలో చూసినట్టుంది. మొహం, జ్ఞాపకం రాలేదు.

'ఓసి వెర్రిమొహమా, మన కాంభోట్ల మేష్టారి పెళ్లమే ! నేను మేజిస్ట్రేటుగా ఉన్నప్పుడూ ..... ఎక్కడా .... తునిలో .... మన రాజగోపాలుడికి సంస్కృతం చెప్పేవారూ .... ఆయనన్నమాట .... మరోలా అనుకోకండమ్మా, ఉత్తి మందమరుపు మనిషి !'

'అయినా ఒక ఊరా, ఒక లోకమా బాబూ ! ఆ ఉద్యోగంలోంచి ఈ ఉద్యోగంలోకి వచ్చారా మరి...'

'మొన్న నేను క్యాంపు కెళ్లినపుడు యథాలాపంగా వీళ్లింటికి వెళ్లాను .... పాపం వీళ్ల సుబ్బన్నకి నూటమూడు దాకా జ్వరం ఉంది .... వారం రోజుల్నించి మూసిన కన్ను ఎరగడట ..... అలాంటిచోట వైద్యమేం జరుగుతుంది చెప్పు ? ఇక్కడ మంచి వైద్యులున్నారుగా చూపిద్దామని అప్పటికప్పుడు బలవంతంచేసి తీసుకొచ్చేశాను. ఒకపట్టాన మేష్టారు ఒప్పుకోలేదనుకో .... మేష్టారు రాడానికి శలవు కుదర్లేదుట .... సాయంగా ఉంటాడని వాళ్ల తమ్ముడు వెంకట్రమణని పంపించారు ....'

'లోపలికి రండమ్మా స్నానం చేద్దురుగాని' అన్నాను. ఆదుకోనూ వచ్చు, అవసరానికి అడ్డు పడనూ వచ్చు.... ముందు చెప్పడం, చెయ్యడం ఏం ఉండదు, వీళ్ల పద్ధతే అంత .... హడావిడి మనుషులు !

*　　　*　　　*

కున్నవాళ్లు లేరు. అత్తాకంట పైపున ఇంతట ఉద్యోగాలు చేసినవాళ్లూ లేరు. డబ్బు విలువా, కాలం విలువా గ్రహించి క్రమశిక్షణకి ప్రాణమిచ్చే ఆనాటి ఆంగ్లేయుల దగ్గిర సౌనసిపించుకుని ఉద్యోగాలలో ఉన్నత పదవులను మేడ మెట్లెక్కినట్టు ఎక్కేశారీయన..

'సీకేమే, అబ్బో గవర్నమెంటు ఆఫీసరు భార్యారత్నానివి ! వేలకి వేలకి జీతమే ఉంటుంది..... ఇక బళ్లకొద్దీ పై రాబళ్లు, అవి లెక్కేమిటిలే !' అనేవారు మావాళ్లు. పై రాబళ్లంటే జ్ఞాపకం వచ్చింది, జీవితంలో ఒకే ఒకసారి ఇలాంటివాటికి ఎగబడడమూ, మరి లేవకుండా దిగబడడమూ కూడా జరిగింది.

ఒకరోజున కన్నుకుట్టే కమలాఫలాల నిండు బుట్ట మా యింటికి చేరింది .....

పిల్లలు యింకా ఇంటికి రాలేదు. వదిన వంటింట్లో ఉంది. ఈయన ఆఫీసు నుండి వచ్చారు. రాగానే బుట్ట చూశారు. చూడగానే ముగ్గుబుట్టలాంటి ఆయన మొహం బొగ్గు తట్ట అయిపోయింది. ఖాండ్రించి ఉమ్మేశారు, గర్జించి కడశేశారు.

'ఇదెవరు తెచ్చారు ? ఎవరు లోపల పెట్టించారు.'

'ఉంచండి పిల్లలు తింటారు.'

'ఈ ఏడుపు కూడా ?'

'ఇది ఏడుపు కూడనా?'

'కాదా ? ఇది ఎవరు ఎందుకు ఏ ఉద్దేశంతో మన కిచ్చారు ?'

మనం ఎందుకు పుచ్చుకున్నాం ? మనకీ, వాళ్లకీ ఏమిటి ఒప్పందం ?

'ఇది చిరుతిండి కాదా, చిల్లర బతుకు కాదా, సిగ్గుచేటు కాదా ?' వదిన వంటింట్లోంచి పరుగెత్తుకొచ్చింది.

'చాల్లేరా .... ఇంకో నాలుగు పేర్చు .... ఇంతోటి మహాపరాధానికి ఉరిశిక్ష విధిస్తే సరి .... అక్కడికి ప్రపంచంలో అందరూ మడిగట్టుకున్నట్టు....'

ఫ్రీగా సినిమాకి వచ్చిన 'సర్కిలు ఇనస్పెక్టరు' పెళ్లాన్ని చూస్తే. 'దీన్ని తీసుకెళ్లిపోతే విలువ దోపిడి యిస్తాను' అని మొక్కుకొని సినిమా మేనేజరు ఉండడు. సరాసరి షాపుకి వచ్చేసి 'వెనక నించి పంపిస్తాం సామ్మ' అని పది పట్టు చీరలు ఏరి పట్టుకుపోయే 'సేల్సు టేక్సు ఆఫీసరు' కూతుర్ని చూస్తే 'దీని ఏడేడు తరాలూ ఏకమై ఎప్పు డేడుస్తారో' అని ఎదురుచూడని బట్టల షాపు యజమాని ఉండడు .... వద్దు .... మనకీ లంచాలు వద్దు .... ఉచితంగా వచ్చిందేమీ ఉచితమైంది కాదు .... అది పళ్లగంప కాదు .... ముళ్ల కంప .... ముందవతలికి సాగనంపండి.'

'రాబళ్లు కావవి బళ్లు' అంటారు మావాళ్లు 'మామూళ్లు కావివి ముళ్లు' అంటారు మావారు.

ఏదైతే మా కెందుకు గాని నా పిల్లలకు పెట్టుకుందా మనుకున్న గంపెడాశా నా ముందు నుంచి చూస్తుండగా కదలిపోయింది !

ఇక నెలకి వచ్చే మూడొందల రూపాయల్లోనూ ఒకటోతారీఖుకే వందా ముందు మనియార్డర్లు వెళ్లిపోవల్సిందేకదా .... మరి .... ఈయన్ని పెంచి పెద్దచేసిన పింతల్లి ఉందిట కదా, అతి హీన స్థితిలో ఉన్న ఇద్దరు ముగ్గురు స్నేహితులట కదా, ఇవన్నీ పంపకపోతే వీళ్లందరి నోరూ కొట్టేవట్టే కదా .... కట్టుకున్న పెళ్లాం, బిడ్డలూ మాత్రం ఏమీ అనడానికి లేదుకదా .... ఇదేకదా ఈయన కథా .... పై వాళ్లకి ఇచ్చేటప్పుడు మాత్రం ఈయన చేతికి ఎముక ఉండదు. ఇంట్లో ఖర్చు పెట్టేటప్పుడే విపరీతమైన పొదుపూ, బ్రహ్మాండమైన జాగ్రత్తాను !

పెద్ద పండుగ కయినా ఆడపిల్లలకి బట్టలకని చవక రకం ఏక రంగు సైను తాను తెస్తే ఎది భస్తే మాకొద్దని వాళ్లు గెంతుతున్నప్పుడూ, వరసపెట్టే ఏకబిగిని, మొగపిల్లలకి సమ్మర్ క్రాపు చేయిద్దా మనుకుంటే మంగలాడికి దొరక్కుండా గంటకి అరవైమైళ్ల స్పీడులో పిల్లలు పరుగెడుతున్నప్పుడూ .....



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ అగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

ప్రకాశవంతమైన తెలుపుకి
విక్టోరియా బ్లూ
OOB

ఉత్తమమైన
అల్ట్రామెరిన్
బ్లూ

వెస్టు జర్మనీవారి సహాయముతో
ఇండియాలో తయారుచేయువారు

అల్ట్రామెరిన్ అండ్ పిగ్‌మెంట్సు
లిమిటెడ్
అంబత్తూర్ — మద్రాసు సమీపమున

మద్రాసు, ఆంధ్రా, కేరళాకి ఏజంట్సు;
ఎస్. రమనలాల్ బ్రదర్సు, 416, మింట్ స్ట్రీటు, మద్రాసు-1.

కరుణాత్మురాలు

ఈ చేతకాని అమ్మే ఆ అమాయకులకి శరణాగతి !

ఇంకా ఏం చెప్పను ఈయన లీలలు !

వీళ్ల స్వభావమే ఇంత .... అసాధ్యపు మనుషులు,

* * *

'నువ్విలాంటివి వెంటనే వదిలేసి అన్నయ్యా నెందు కడుగవు ?' అంది వదిన. ఏమిటన్నట్టు చూశాను.

'ఇవాళకి వారంరోజు లయింది వాళ్లొచ్చి. ఆవిడా, ఆవిడ చంటిపిల్లా, మరిదీను .... ఒకళ్లా ఇద్దరా ? వీళ్లందరూ కాక ఆ జ్వరం పిల్లాడొకడూ .... ఏం రోగమో ఏమిటో. ఆ కుర్రాణ్ణి చూస్తూంటే నాకు భయమేస్తోంది .... నాకీ ఇంట్లోంచి పారిపోదా మనిపిస్తోంది. దేన్ని చూసి నువ్వు సహిస్తున్నావో నాకేం అర్థంకావడంలేదు.'

'తీరా తీసుకొచ్చారు .... ఆసుపత్రిలో 'బెడ్' దొరకలేదుట .... మధ్యలో ఎక్కడికి పొమ్మంటాం పాపం ?' అని ఆవిణ్ణి అప్పటికి ఊరుకోబెట్టేను. ఆ రాత్రి పదకొండున్నర అయింది. నా పనులన్నీ అయేసరికి .... వదిన ఈ రెండ్రోజుల నుండీ యింట్లోకి రాక పని మరీ ఎక్కువైపోయింది. పిల్లలూ ఆయనా భోంచేశాక వదినకి వేరే తీసికెళ్లి వడ్డించాను. వెంకట్రమణ సినిమాకెళ్లి వచ్చాడు. పదయింది. ఆయనగారికి పెట్టి, తర్వాత నే తిని వరహాలమ్మగారి చంటిపిల్లకి వేణ్ణీళ్లు ఫ్లాస్కులో పోసి—వంటిళ్లు కడిగి .... పొయ్యి అలికేసి .... పెరటి తలుపూ, వీధి తలుపూ తాళాలు వేసుకుని .... మరచెంబుతో నీళ్లు పట్టుకుని యివతల పడేసరికి పన్నెండు టంగని కొట్టింది.

'అమ్మా, అబ్బా .... అయ్యో .... బాధ ....'

నా గుండె దడదడ కొట్టుకొంది. పాపం సుబ్బన్న మూలుగుతున్నాడు. కిటికీలోంచి చూశాను. బాధతో పిల్లాడు అటూ యిటూ పొర్లుతున్నాడు. పిల్లాడి కాళ్ల దగ్గర బుర్ర పెట్టుకుని వరహాలమ్మగారు పడుకుని ఉంది .... ఆవిడ కాళ్ల దగ్గర చంటిపిల్ల గుర్రెట్టి నిద్దరోతోంది. ఇదే నిశి రాత్రి వేళ .... ఇంట్లో అందరూ పడుకునే వేళ .... ఇలా ఓ వారం వరకూ ప్రతిరోజూ .... నే నొక్కర్తెనే మేలుకుని తీవ్ర జ్వరపీడితుడైన ఆ రోగి హృదయ విదారకమైన దీనాలాపన వినేదాన్ని ....

ముచ్చెమటలు పోసేవి, కాళ్లూ, చేతులూ వణికేవి .... దేనికి నా భయం ?

'అమ్మా, ఆ పాప నా పుస్తకాలన్నీ చింపేస్తోంది. మా మేష్టారు కొడుతున్నారు .... వీళ్లింకా ఎన్నాళ్లుంటారే అమ్మా .... పొమ్మని నాన్నతో చెప్పించవేమే' అనేది మా అమ్మాయి పద్మ—చిన్నది దీనికేం తెలుసు ?

'ఆ వరాహాలమ్మగారు నన్ను 'వెధవా' అని తిడుతోందే అమ్మా ..... ఉన్న మూడు గదుల్లోనూ ఓ గది వీళ్లే ఆక్రమించారు..... నా ఆట సామాను, తన అలమార్లో పెడితే పెద్దక్క విసిరేసింది. చూడవే అమ్మా .... వీళ్లని ఎప్పుడు పంపించేస్తావే బాబూ' అనేవాడు మా జగన్నాథం — కుర్రాడు, వీడో వెరుగు ?

'మరీ అన్నయ్యకి ఇంత ఇంగిత జ్ఞానం లేక పోయిందేం సీతా .... అయినా పూర్తిగా వాణ్ణనీ తేరు .... వాణి ఆడిం దాటగా. పాడింది పాటగా

తయారుచేసింది నువ్వు. నీదీ తప్పు." అనేది వదిన—నామీద అభిమానంగాని, పాపం ఈవిడేం చేసు ?

'ఓ యబ్బో సేసేవోళ్ళుండాలే గాని, ఇంకో ఇంతమంది మనుసుల్ని నేనూ ఇల్లు నింపేద్దును. మా రాజా ఆయన తీస్కొస్తే ఒచ్చాడు గాని ఈయమ్మ ఎలా ఒప్పుకుందీ అంట ? సేతులరి గేలా తోమిపారెయ్యడానికీ దాసీపీనుగ అగోరిత్తోంది నా ? ఓ యబ్బో ఎవరికి తెలియని ఎవ్వార మిది .. ఏమాట కామాటే సెప్పుకోవాల. మునుపు సిక్కని కాపీ వీళ్లేసేదీ సీతమ్మ .... ఈ ఒరాలమ్మగోరి కుటుంబం దిగడ్డాక నారాయణ నీల్లు నీల్లు ! .... అయినా ఈ సీతమ్మగోరికి ఎంతోపిక యిచ్చాడో ఆ బగుమంతుడు.' అనేది దాసీది అప్పాయమ్మ. వెర్రి పీనుగ, దీనికేం ఒరుగు ?

'సీతా, రెండ్రోజు లనగా బత్తాయిపళ్లు అయి పోయాయిట .... వీళ్ల పాపకి రెండోమాటుకు హార్లిక్సు అలవాటుట .... అన్నీ నేనే కనుక్కోక పోతే కాస్త నువ్వు కూడ భారం వహించకూడదూ? వాళ్ళు మనింటి కెందుకొస్తారు చెప్పు ?' అనే వారు ఆయన. తెలివితక్కువ మనిషి, నా బాధ ఈయనేం పసికట్టు ? వీటన్నిటినీ మించినవి వరహాలమ్మగారి విమర్శలు.

'ఎలా ఉందే పిల్లాడి ఒంట్లో' అనుకుంటూ పది రోజులనాడు వచ్చారు కాంభోట్లు మేష్టారు.

'శలవు దొరికింది కాదు.... తమ్ముడు కూడా ఉన్నాడు గదా అని తెగించి రాలేకపోయాను .... ఎలా ఉంది సుబ్బన్నకి ?'

వరహాలమ్మగారి తరవాతి అవతారం ఎత్తింది.

'ఎలా ఉందా, ఏడిసినట్టుంది .... ఇక్కడెలా ఉందా, ఆఘోరించినట్టే ఉంది. మే మెలా ఉన్నామా, అడుక్కుతిన్నట్టే ఉన్నాము !'

'మమ్మల్నిక్కడికి వంపేసి మడదుక్కలా కాలం వెళ్లబుచ్చుదామన్న దుర్బుద్ధి కాకపోతే .... ఈ పాడు కొంపలోకి మమ్మల్నెందుకు పంపించారు చెప్పండి ?

సమయానికి పిల్లలు ఎవరూ యింట్లో లేరు... వదిన కూడా అదృష్టవశాత్తుగా యింట్లో లేదు... నేను పెరట్లో ఆవిడ అంట్ల గిన్నెలు తోము తున్నాను. ఆవిడ గిన్నెలు వేర్చు, అవి దాసీది తోమ డానికి వల్లకాదు. ఆవిడకి అన్నీ అక్కడ అమర్చి పెడితే అదీ ఆచారం ఒలకబోస్తూ కుంపటిమీదకి గిన్నెలు ఎక్కించి దింపుకుంటుంది. ఆవిడ శ్రీ కూర్మంలో వీరవైష్ణవం పుచ్చుకొందిట .... ఎవళ్లచేతా మీ తినదు. (.... 'చీవాట్లూ, చెప్పు దెబ్బలూ తప్ప' అంటుంది వదిన !')

'ఏమిటంత పెద్ద గొంతుక, ఎవరేనా విన గలరు .... బాగుండదు, ఊరుకో'

'ఏం చేస్తారేం గాడిద గుడ్డు ? నాకు ఒళ్ళు మండిపోయాక నా నోటికి ఇంకేమిటి అడ్డు ?'

కాంభోట్లుగారి ప్రయత్నమేం కలసిరాలేదు కాబోలు ......

'ఏం పిల్లలు, ఏమి అల్లరి ! అయ్యోరామ ! ఆ పడింది పిడుగా, పిప్పళ్ల బస్తానా అనుకొనే టంతగా దుబ్బుని గెంతులు, ఆ అరిచింది ఉరుమా, ఉలూకమా అన్నంతగా కూతలు, నా ముందు నుంచే తైతలాటలు, నా మీదనుంచే వాలు మొగ్గలు... పిల్లలాటండీ బాబూ పిశాచాలు గానీ !'

ఈ మాటలు వింటున్న నాకు ఒళ్ళు మండి పోయింది. నా యింటికి [illegible]

కుంటూ నా పిల్లల్ని దుమ్మెత్తిపొయ్యడానికి ఇదెవర్తి ? ఇంచుమించు లేచి రాబోయాను. నా ఇంగితం నన్ను చెయ్యి పట్టుకు కూచోపెట్టింది.

'ఇక ఈయనగారి వెధవ చెల్లెలుంది .... 'తూ' అంటే తుపాకి నేస్తుంది. మనతో మాట్లాడదు. భూమికి అల్లంత ఎత్తున నడుస్తుంది.... దేన్ని చూసుకునో ఆ గర్వం నాకు అర్థంకాదు.'

'వీళ్లందరితో మనకేం పని .... సమయానికి వచ్చి సదుపాయం చేసినవాడు ఆయన .... ఇంట్లో చాకిరీ చేసేది యిల్లాలు .... వీళ్లిద్దరూ మన్ని చల్లగా చూస్తే చాలదూ ?'

'ఓ చూడకేం ? ఈ యింటి ఛాయలకు రాడానికి భయపడి ఆ మొగాయన దగ్గిరుండి వేయించుకుని క్యాంపులమ్మట తిరుగుతూ ఉంటాడా .... ఇక ఇల్లాలినే చెప్పుకోవాలి .... పైకలా చాపకింద నీరులా ఉంటుంది కాని చెప్పదగిన చుప్పనాతి .... పది మాటలకి ఒక్క చూపు చూస్తుంది...... అంతే .... అందరూ భస్మం కావలసిందే. ఏదో చేసుకుపోతుం దనుకుంటే ఆ మనసులో నామీద ఎంత అక్కసుందని !'

'అన్నిట్నీ భరించగలను. ఉడయవరుల దగ్గర ఒప్పందమే, అనాచారపు కూడు. ఎలా సహించను? ఆ బజారు గుడ్డలతోనే అందరూ భోజనానికి కూచుంటారు. ఈ చాకింటి మడతలతోనే ఈ సుకుమారి వడ్డిస్తుంది. శ్రీమన్నారాయణమూర్తీ, తండ్రీ ఆఖరికి ఎలాంటి మాలకొంపలోకి తెచ్చి పారేశావయ్యా !

'ఇవన్నీ ఒక ఎత్తు .... సుబ్బడి జ్వరం ఒకెత్తు .... బంతిలాంటి పిల్లడు బల్లిలా అయిపోయాడు .... వెర్రినాన్న లేవడ మెప్పుడో .... జ్వరం హెచ్చుడమే గాని తగ్గు మొహం పట్టేట్టు లేదు ..... ఆ వైద్యుడు చచ్చి నాడు వంద కబుర్లు వంపినా వచ్చి చావడు.

'ఇంతకీ ఎప్పు డేం కావాలో కనుక్కునే దక్ష తేదిలెండి ?'

ఆవిడ ఏడుస్తోంది .... రాంభోట్లుగారు ఓదారుస్తున్నారు.

అప్పుడే వచ్చారు కాబోలు, ఆయన గొంతుక వినిపిస్తోంది.

'అయినా యీ డాక్టరుతో ఇంక లాభం లేదమ్మా .... మొదట మలేరియా అన్నాడు. తర్వాత న్యుమోనియా అన్నాడు. ఇంకో అతను ఈ ఊళ్లో ఉన్నాడు. ఫారెన్ రిటర్న్‌డ్. వెళ్లి పిలుచుకువస్తాను. మరేం భయపడకండి, తగ్గి పోతుంది....'

ఆయన క్యాంపు నుంచి ఎప్పుడొచ్చారో నాకు తెలియదు. కొత్త డాక్టర్ని పిలవడానికి ఎప్పుడెళ్లారో నాకు తెలీదు, ఏం చెప్పను !

వీళ్ల వాలకమే అంత, కంగారు మనుషులు !

* * *

కొత్త డాక్టరుగారు రెండ్రోజులకిగాని రాలేదు. అప్పటికి కాంభోట్లుగారు వెళ్లిపోయారు, ఏదో పనుందిట .... తమ్ముణ్ణి కూడా తీసుకెళ్లి పోయారు. .... అవాళ మధ్యాహ్నమే ఈయనా కేంపుకి వెళ్లారు .... ఆ సాయంకాలపువేళ ఆ డాక్టరు గారు వచ్చి అరగంటసేపు రోగిని పరీక్షించారు. మర్నాడు మధ్యాహ్నం కంపౌండరును వెంట బెట్టుకు వచ్చారు. డాక్టరుగారు రోగికి ఏం వైద్యం చేశాడో నాకు తెలియదుగాని కంపౌండరు

మాత్రం మా కందరికీ చిటుకూ, చిటుకూ మని తలో ఇంజక్షనూ పొడిచేశాడు.

డాక్టరుగారు నన్ను పెరట్లోకి తీసుకెళ్లారు....

'చూడండమ్మా—నాకు మొదట్నుంచీ అను మానంగానే ఉంది, ఈ రోగం యిదీ అని .... కాని నిదానంగా పరీక్షిస్తేగాని చెప్పలేం గదా .... ఇవాళ్టికి రూఢిగా తెలిసింది .... పంతులుగారు చూస్తే ఊళ్లో ఉన్నట్టు లేరు, మీరు చూస్తే పిల్లా జల్లతో ఉన్నట్టున్నారు. అందుకే ఎందుకేనా మంచిదని ఇంట్లో అందరికీ ఇంజక్షన్లు యిప్పించాను. అయినా ఈసారి వచ్చిన మందులు అంత 'పవర్‌ఫుల్' గా ఉన్నట్టు కనబడవు ... ఇంజక్షన్ల దారి ఇంజక్షన్లదే. రోగాల దారి రోగాలదే .... కొని తెచ్చుకున్నట్టు ఈ భయంకర వ్యాధిని ఇంట్లో తెచ్చి ఎందుకు పెట్టుకున్నారమ్మా నాకు తెలీక అడుగుతాను ? సరేగాని, ఇప్పుడు మూడోవారమ్మా, ఇంకో పది రోజులలోగా యిటో ఆటో తేల్చే స్తుంది .... ఇప్పుడే వ్యాధి ఎక్కువగా సంక్రమించ డానికి అవకాశం కూడా ఉంది .... కాచి చల్లార్చిన నీళ్లుగాని ముట్టుకోవద్దు. పిల్లల్ని ఆ దరి దాపులకి వెళ్లనియ్యొద్దు .... ఏంజబ్బో విన్నారు కదూ, టైఫాయిడు !'

నా శరీరం ఒక బట్ట అయినట్టూ ఎవరో ఒక చుక్క జీవరసం లేకుండా పిండేసినట్టూ అయిపో యింది, ఈమాట వింటూంటే. నేనా పెరట్లోనే, చీకట్లోనే, ఆ చెట్టు మొదట్లోనే కూలబడిపో పోయాను. ఒక్కొక్క పేరు వింటే, ఒక్కొక్క తీరు చూస్తే బ్రతికున్నాళ్లూ కొందరికి భయోత్పాతాలు ఉంటాయి మరి !

నేను పుట్టిన పన్నెండేళ్లకి మా తమ్ముడు పుట్టేడుట ..... అమ్మా, నాన్నా వాణ్ణి కంటికి రెప్పలా కాపాడ్డంలో చిత్రమేమీ లేదు ! నేను ఎత్తుకుమోసి ఉత్తుత్తిపాలు పోసే రబ్బరు

31 వ పేజీ చూడండి

'మీ రూంమేట్టు నిద్రలో కూడా స్వరాజ్యం స్వరాజ్యం అంటున్నాడు ... దేశభక్తుడా?...'

'కాదు! అది వాడి ప్రేయసి పేరు !!...'

కరుణాత్మ రాలు

ముద్దు పెట్టుకుని, ఆ చేతిలోనూ, ఈ చేతిలోనూ చెరో రూపాయీ పెట్టి, ఆ కంటినీ, యీ కంటినీ మరోకసారి తుడిచి గుండె రాయి చేసుకుని బండీ ఎక్కేను ! మా పద్మావతి ఏడాది పిల్లప్పుడు—పెరటి అరుగుమీద కూచుని మంచి మాటలాడి అన్నం తినిపిస్తున్నప్పుడు—వచ్చిపడింది టెలిగ్రాము.

చిట్టికి టైఫాయిడు వచ్చిందనీ వెంటనే రమ్మనీ ......

ఈ అయిదారేళ్లలోనూ వాడిలో అంతటి మార్పు నేను ఎప్పుడూ ఊహించలేనిది .... నన్ను వాడు మరిచిపోయాడని కాదు .... కాని వాడి ప్రాణాలన్నీ ఇప్పుడు వేరొక వ్యక్తిమీద ఉన్నాయి. వాడితో సెకండు ఫారం చదువుతున్న కుర్రాట్ట .. వారాలు చేసుకుని చదువుకొనేవాడట .... ఆరో ప్రాణంలా తమ్ముడు జబ్బుతో బాధపడుతున్న న్నాళ్ళూ, ఆ కుర్రాడు, వాడి పేరు వేణుట, తమ్ముణ్ణి వదిలిపెడితే ఒట్టు ....

అయ్య యివ్వలేనిదీ, అక్క చెప్పలేనిదీ—ఆఖరికి అమ్మ కూడా పెట్టలేనిదీ—ఏదో—వేణు, తమ్ముడికి యిచ్చేవాడు. కాళ్లు పిసికేవాడు. తల పట్టేవాడు. కథలూ, కబుర్లూ చెప్పేవాడు.

అయిదు నిమిషాలు వాడు అవతల కెడితే చాలు.

'ఒరే వేణూ' అని తమ్ముడు పిలిచేసేవాడు.

'ఒస్తున్నారా గోపీ' అని పరుగెత్తుకు వచ్చేసే వాడు.

ఆ పిలుపులో ఆప్యాయత, ఆ జవాబులో ఆత్మీయత, అక్కడున్న వాళ్లకర్థ్కాడా అరంకాని విషయాలు.

'వేణూ, నన్ను విడిచి ఎక్కడకూ వెళ్ళవు కదూ ?'

'నే నెక్కడికి వెడతాన్రా గోపీ, నా కెవరున్నారని ? మరి నువ్వు ? నన్ను విడిచి వెళ్లిపోవు కదూ ?'

'ఛా అబ్బాయ్ ఏం మాటలని ?' అని నేను దెబ్బలాడేదాన్ని.

ఒకళ్ల నొకళ్లు కౌగలించుకుని పడుకునేవారు. ఓనాడు డాక్టరుగారు వచ్చి నాన్నని గట్టిగా కేకలేశారు.

'మీకేం మతుందా, పోయిందా, అంటురోగమని తెలిసి కూడా ఆ అబ్బాయిని మీ గోపీ కూడా పడుకోనిస్తున్నారా.'

చిట్టిగాడికి నిద్ర పట్టినపుడు వేణుని మెల్లిగా పక్కలోంచి తీసేశాను. తెలివి రాగానే గోపీ ఒకటే ఏడుపు ! ఏమయినా వేణుని దూరంగానే ఉంచేశాము. ఆ రాత్రి తమ్ముడికి మళ్లీ మాటమూడు వచ్చేసింది ! ఎలాగ, ఏం దారి ?

ఆ రాత్రి నేను, అమ్మ, నాన్న, అందరం కూచుని తమ్ముడికి బోధపరిచాం .... ఎంతో అయిష్టంతో ఎలాగో ఆఖరికి ఒప్పుకున్నాడు .... వేణు కళ్లల్లోకి చూస్తే మాత్రం ఏమాత్రం ఒప్పుకున్నట్టు కనబడలేదు.

ఆ మర్నాటి నుంచీ తమ్ముడికి జ్వరం తగ్గుముహం పట్టింది. ఆవాళ జ్వరం తొంభై తొమ్మిదికి కూడా దిగింది. వాడికి ఆ రాత్రి బాగా నిద్ర పట్టింది. కూడ్డాను. పద్మకి పాలు పడదామని ఆ మర్నాడు పొద్దున్న వంటింట్లోంచి యివతలికి వస్తున్నా .... ఏదో మూలుగు వినబడితే ఏమిటా అని చూశాను..... వరండాలో దుప్పటి కప్పుకుని వేణుగాడు ఉహూహూహూ మని వణుకుతున్నాడు. ఇదేమిటని ఒంటిమీద చెయ్యివేసి చూద్దునూ, ఒళ్ళు కాలిపోతోంది ! వెంటనే నాన్నని కేకేశాను. ఆయన చెప్పిన ప్రకారం రిక్షామీద వాణ్ని కూచో పెట్టి—వాళ్లింటికి తీసుకెళ్లి—వాళ్ల మామ్మకి అప్పజెప్పేను.

'అయ్యో, అయ్యో—గుడ్డిముండని కానుకోలేక పోయాను. దిక్కులేనివాడు కదా పెద్దింటి ప్రాపకం అబ్బింది కదా అని మురిసిపోయాను. ఈ జ్వర మేమిటి తల్లీ !' అని గుండెలు బాదుకుంది ఆవిడ. నేనూ, నాన్నా, అమ్మా ప్రతి రోజూ వేణుని చూచి వస్తుండేవాళ్లం. కావలసిన పళ్ళూ, మందులూ యిచ్చేవాళ్లం. ప్రతిరోజూ నాన్న డాక్టర్ని తీసికెళ్లేవాడు. వాడి రోగం పేరు విని మా గుండెల్ పీచు పీచు మన్నాయి. టైఫాయిడుట !

రోగం తగ్గినకొద్దీ మా చిట్టిగాడిని పట్టుకోడం చాలా కష్టమైపోయింది. ప్రతి నిముషమందూ ఆ వేణుగాడి తలంపే .... రెండు చేతుల వేళ్ళూ కీలించి తల క్రింద పెట్టుకుని .... కళ్లల్లో నీటి బిందువులు బుగ్గలమీంచి కారుతుండగా వచ్చే పోయేవాళ్లందర్నీ నిలదీస్తాడు. వాడికి జవాబు చెప్పడం చాలా కష్టమైపోయింది.

'నా పక్కలో పడుకున్నవాణ్ని లేవదీసి కూచోబెట్టేరు. కూచున్నవాడిని నిలదీసి వెళ్లగొట్టేరు. ఏడి, నా వేణు ఏడి ?

'ఎక్కడో ఊరు కెళ్ళేడని అబద్ధాలు కూడా దేనికి ? నాతో చెప్పందే యింటికేనా వెళ్లడు వాడు. చెప్పకుండా ఊరికి వెడతాడా ? అన్నీ అబద్ధాలు. వేణుగాణ్ణి ఏం చేశారు ?

'నాతో చెప్పకపోతే నేను తెలుసుకోలేననుకున్నారా ? నా దగ్గరకి రాకుండా వాడికి ఏ రోగం వచ్చిందో .... నాకు యింత జబ్బు చేస్తే ఇన్ని విధాల నాకు చేసి తగ్గించాడే .... వాడికి జబ్బు చేసినప్పుడు నేను వెళ్లి చూడడానికైనా లేదా ?'

వెక్కివెక్కి ఏడ్చేవాడు. అమ్మ లాలించేది. నేను మరపించేదాన్ని .... నాన్న బెదిరించేవాడు.

ఒక పత్రికలో సినిమా సంపాదకుడు తన డెస్కు మీద 'సినిమా సంపాదకుడు' అనే బోర్డు చేయించి పెట్టుకున్నాడు. పది సంవత్సరాల తర్వాత చనిపోయిన అతని ఉద్యోగం అతని కొడుక్కి వచ్చిందిట. అతను బోర్డుమీద అక్షరాలు సినిమా సంపాదకుని కుమారుడు! అని మార్పించాడు.

కె. కె. రావు (మద్రాసు)

ఏద రెన్ని చెప్పినా చిట్టిగాడు వింటేనా ?

ఆవాళ .... నా జీవితంలో మరచిపోలేని రోజు .... చిట్టిగాడికి పత్యం పెడదామనుకున్న రోజు .... పగలు పది గంటలయి ఉంటుంది ....

నాన్న కోర్టుకి వెళ్లిపోయారు. ఉయ్యాల మీద పద్మా, గోపీ కూచుని ఊగుతున్నారు. నేనూ అంతసేపూ అక్కడే ఉన్నాను. అమ్మ కేకేస్తే లోపలికి వెళ్లాను, చిన్న వెండిగిన్నెలో చారూ, చిన్న పళ్లెంలో వేయించిన బీరకాయముక్కలూ పట్టుకుని నేనూ, ప్రత్యేకంగా పత్యానికని అక్కలా ఒండిన అన్నపుగిన్నె, ఇంకోచేత్తో వెండి కంచమూ, మంచినీళ్ల గ్లాసూ పట్టుకుని అమ్మయివతలికి వచ్చాము. మా చేతుల్లో పదార్థాలు భళ్ళున అప్రయత్నంగా జారిపోయాయి ! సిద్ధాన్నం నేలపాలయింది. గోపీ ఉయ్యాలమీద లేడు. 'అమ్మా .... మామా .... అ పోయే' అంటోంది పద్మ !

పరుగు పరుగున వేణూ వాళ్ల యిల్లు చేరుకున్నాం .....

'నువ్విలా ఉన్నావని నాకు తెలీదురా వేణూ, నన్ను క్షమించరా వేణూ ! అని వేణు పాదాలను కన్నీళ్లతో అభిషేకం చేస్తున్నాడు గోపి. మమ్మల్ని చూడగానే వాడి పక్కమీదికి చేరిపోయాడు. ఇద్దరికీ ఒకటే దుప్పటి కప్పేశాడు .... వాణ్ని కౌగలించుకున్నాడు.

'నేను రాను .... నన్ను చంపినా సరే .... '

నాన్నని పిలిపించి అంతా ఆలోచించి ఆఖరికి యిద్దర్నీ ఇంటికి తీసుకొచ్చాం. వచ్చిన నాటి రాత్రే చిట్టిగాడికి జ్వరం మళ్లీ వచ్చింది. వాడికీ టైఫాయిడ్ తిరగబెట్టింది !

'ఒరే, మనం ఇన్నాళ్ళూ స్కూలుకి వెళ్ళ లేదు కదా మనకి ఆబ్సెంటు పడుతుంది కదరా' అనుకునేవాళ్ళు.

పడకేం, పడింది. ఇద్దరికీ ఆబ్సెంటు పడింది ! రెండు మూడు రోజుల తేడాలో, విధి అనే క్రూరమైన ఉపాధ్యాయుడు తన కఠినమైన హస్తంతో వీళ్లిద్దరికీ ఈ లోకంలో శాశ్వతమైన ఆబ్సెంటు మార్కు వేశాడు !

* * *

నేను, పెరట్లోనే చీకట్లోనే చెట్టు మొదట్లోనే కూలబడిపోయానని చెప్పేను కదూ ! నా పిల్లలు నన్ను వెతుక్కుంటూ వచ్చి నన్ను చుట్టుముట్టేశారు.

ఇదేమిటే అమ్మా యిక్కడున్నావ ?

అబ్బా లోపలికి రావే బాబూ.

మాకు భయమేస్తోందే.

ఆకలేస్తోందే.

పదవేమే.

దావే.

లా.

'లక్షలకొద్దీ పక్షులకి ఆశ్రయమిచ్చేదానివి .... వృక్షమా ! నువ్వే చెప్పు నా పిల్లలకి ఏ ఆపదా రాదుకదా ! నేను కనపడకపోతే ఇలాగే అమ్మా, అమ్మా అని వచ్చి నన్ను వెతుక్కుంటారు కద, నన్ను చుట్టుకుంటారు కద !'

సుబ్బన్నకి టైఫాయిడు అని తెలిసిన దగ్గర నుంచీ నాకు క్షణ మొక యుగమైపోయింది. మధ్యాహ్నం నుంచి సాయంకాలం అయేసరికి కొన్ని సంవత్సరాలు గడిచినట్టు అయిపోయింది.

చెవిలో డాక్టరు మాటలు ..... మనసులో తమ్ముడి జ్ఞాపకాలు.

మనసులో విపరీతమైన భయాలు. అయిదింటికి లేస్తే పన్నెండింటికి గాని తెమలని చాకిరీ నన్ను బాధించలేదు, ఇంత చాకిరీ చేసినా అమ్మ అందరికీ లోకువ కనుక అందరూ నన్నే తప్పు పట్టినా నాకు కష్టమనిపించలేదు. ఆఖరికి వరహాలమ్మ గారి సూదుల్లాంటి మాటలు కూడా నన్ను కదిలించలేదు.

'వెంకట్రమణమూర్తీ, తండ్రీ, మా ఆపద గట్టెక్కించు.... పిల్లలెవరికీ ఆ విషజ్వరం అంటుకోకుండా రక్షించు .... ఇంటిల్లిపాదీ నీ దర్శనం చేసుకుంటాం !' అని మొక్కుకున్నాను.

'రోగం బాగా వ్యాప్తి చెందే కాలం ఇదే, జాగర్త సుమండీ !' అన్న డాక్టరు మాటలూ .....

'ఎవళ్ళ బాధలు ఎవరికి తెలుస్తాయి ? మళ్ళీ ఆవిడా గంపెడు బిడ్డల తల్లి !' అన్న వరహాలమ్మ శాపనార్థాలూ ......

'విన్నావా వదినా, ఆ సుబ్బన్నకి కొట్టేసిందట. .... ఇంతమంది పిల్లలతో .... గుంట వెధవలు వద్దంటే ఆ గదివైపు వెళ్ళక మానరాయిరి .... వచ్చింది వచ్చినట్టు వెళ్ళిపోతే మంచిదే అనుకో .... లేకపోతే .... ' అనే వదిన కబుర్లూ ....

అన్నిటినీ మించి .... అందరూ పడుకునేవేళ ... అర్ధరాత్రివేళ .... భయంకర నిశ్శబ్దం పరిహసించే వేళ .....

'అబ్బా .... అమ్మా .... అయ్యో .... బాధ ....' అని భరించలేని శిరోవేదనతో సుబ్బన్న పెట్టే మూలుగు.......

ప్రత్యేకించి ఆ రాత్రివేళ నాకు ఇంచుమించు పిచ్చెత్తేసింది ...... ఆయన ఊళ్ళో లేరు .... నా ఒళ్ళు కోపంతో ఉడికిపోయింది.

'ఎందుకిలాంటి పని చేశారు, ఎవర్నడిగి ఈ కొంపకి ఈ అరిష్టం తెచ్చిపెట్టేరు ? నా పిల్లల్ని ఈ విషవలయంలో తొయ్యడానికి మీ కెవడిచ్చాడీ అధికారం ?

''మీరేం చేసినా సహించాను. ఇంటికి నాలుగు చక్రాలు కట్టి దాన్ని వీధిలోకి ఓ తాడు కట్టి ఈడ్చినా భరించాను..... పదిమందిలో మీరు 'ఓహోహోహో' అనిపించుకుని 'ఇంతింతై వటుడింతయ్యై ..... ' అని పొంగిపోతూంటే ఇంట్లో నానా బాధా పడుతూ 'ఆకాశంబున నుండి .... శంభుని శిరంబందుండి .... ' అన్నట్టు పాతాళానికి క్రుంగిపోతూ కూడా శమించాను. .... కాని .... నా పిల్లలు ! నోరెరగని వెర్రి నాగమ్మలు ! మంచీ చెడ్డా ఎరగని పిచ్చి నాన్నమ్మలు ! వాళ్ళు మీకేం అన్యాయం చేశారని ఈ శిక్ష విధించారు ? పాలో నీరో ఎరగరే, పాపమో పుణ్యమో తెలియదే ..... ఏం తప్పు చేశారని వాళ్ళని ఈ పరీక్షకి గురి చేశారు ? మీ సహకారంలో వివేచన ఉందా ? మీ ఉపకారంలో విచక్షణ ఉందా ?'

మళ్ళీ ఆయన్ని తిడుతున్నందుకు నాకే కష్టమనిపించింది .....

నా తల గిర్రున తిరిగింది ....
నా కంట్లో నీరు గిర్రున తిరిగింది ....
నా చుట్టూ భూమి గిర్రున తిరిగింది .....
ఎంతసేపు అలా ఉన్నానో నాకే తెలీదు.

'అయ్యయ్యో .... అమ్మా .... ఉస్ .... తలనొప్పి ప్రాణం తీసేస్తోందే అమ్మా '

అంతట్లో ఉలిక్కిపడి లేచాను.

పిల్లలందర్నీ లేపి కూచోబెట్టేను. అందర్నీ పేరుపేరునా అడిగాను. ఎవరికీ తలనొప్పి రాలేదు కదా ! అందరి ఒళ్ళూ తడిమి చూశాను. ఎవ్వరికీ జ్వరం రాలేదు కద !

వదిన దగ్గిర పడుకున్న పద్నాలుగేళ్ళ రంగనీ,



పదేళ్ళ పద్మని నా గదిలోకి తీసుకొచ్చేశాను. గది తలుపులూ, కిటికీ తలుపులూ వేసేశాను. పిల్లలందరి మధ్యా పడుకున్నాను. రెండు చేతులూ చాపి అందర్నీ వీలైనంత దగ్గరగా తీసుకున్నాను.

'చిట్టిబాబూ! గోపీ! పదేళ్ళపాటు నిన్నెత్తుకు మోశాను. ఎన్నోసార్లు చందమామను చూపించాను. నీ అక్కమీద నీకు జాలి లేదా, తమ్ముడూ! మువ్వెళ్ళిపోయి పెట్టిన చిచ్చు చాలదా, నా పిల్లల్లో ఒకర్ని కూడా తీసుకెళ్ళిపోతావా, ఇది నీకు న్యాయమా!'

మళ్ళీ మూలుగు వినిపించింది ....

ఇక భరించలేను .... ఇక ఇక్కడ ఉండలేను ....

ఒక అరగంటసేపు కూచుని ముఖ్యమైన సామాన్లన్నీ సద్దుకున్నాను. వదినను లేపుదామనుకుంటున్నాను. ఇంతలో ఆశ్చర్యంగా ఆవిడే ఇక్కడికొచ్చింది. ఆ చీకటిలో ఆమె మొహం ఎలా ఉందో నేను చూడలేదు. .... చూసే పరిస్థితిలో కూడా నేను లేను!

'వదినా! ఎప్పుడూ ఇల్లు దాటి ఎరుగను, హద్దు దాటి ఎరగను! మీ అన్నయ్యకు చెప్పకుండా కలనైనా కవి ఎరగను! వేళగాని వేళ! అది కూడా ఆయన ఇంట్లో లేనివేళ! .... నాలో ఉన్న ఏ ధర్మమో ఈ రాత్రి నన్ను పిల్లల్ని తీసుకుని ఇల్లు విడిచి వెళ్ళమని బలవంతం చేస్తున్నది!

'ఏం వదినా, తల ఎత్తి మాటాడవేం? నా మొహంలోకి సూటిగా చూడవేం? .... ఏం చెయ్యను చెప్పు .... పొద్దుట డాక్టరామాట చెప్పిం దగ్గర్నుంచీ నా మనస్సు చెప్పలేని మథనానికి గురౌతున్నది .... ఎవరికి ఈ రోగం అంటుకుంటుందో ఈ పసిపిల్లలు ఏమైపోతారో అన్న బెంగ నా నిలువెల్లా దహిస్తున్నది .... నాన్న దగ్గరకు వెళ్ళి ఒక వారం రోజులుండి వస్తాను ....

కరుణాత్మురాలు

'ఏం చెయ్యను? ఆయన్ని మాత్రం, తన స్వార్థం ఏం చూసుకున్నారని తప్పు పట్టను? ఏదో డాక్టరుకి చూపించి పంపెయ్యవచ్చునని తీసుకొచ్చారు..... ఇంతగా విషమిస్తుందని ఆయనకి మాత్రం ఏం తెలుసును?.... ఆయనతో చెప్పి వెళ్ళకపోవడం తప్పే .... అంతేకాదు, నిశితమూ, నిర్మలమూ అయిన ఆయన పరోపకార చింతలో చివరిదాకా సహకరించే ఓర్పు లేకపోయినందుకు సిగ్గుగా కూడా ఉంది. .... అంతకు మించిన మరో ధర్మమేదో నన్ను లొంగదీస్తున్నది!

'వదినా నీ అన్నయ్యతో చెప్పు—ఆయన కఠిన పరీక్షకు నేను ఓడిపోయానని .... అతిథుల కష్టసుఖాలు చివరిదాకా కలిసిపెట్టలేక పారిపోయానని .... కాని .... ఇంకొకటి కూడా చెప్పు.... వీటన్నిటినీ మించినదేదో నన్ను ఓడించిందని!'

'సీ—తా!' అని గట్టిగా అరచింది వదిన. ఆ అరుపు విని బ్రాన్పడిపోయాను. లాంతరు ఎక్కువచేశాను..... అది ఆమె మొహం పైకెత్తి చూశాను..... బలవంతాన ఆమె మొహాన చేతులు అడ్డు తీశాను .... వదిన ఏడుస్తోంది! .... నన్ను కౌగలించుకుంది. వెక్కి వెక్కి ఏడ్చేసింది!

'పులకించి ఎరగని బీడుని నేను. పుష్పించి ఎరగని మోడుని నేను .... కాని విశ్వరూపమైన నీ మాతృ స్వరూపంతో అమృతవర్షం కురిపించావు.....ఇవి దుఃఖాశ్రువులు కావు .... నిలువెల్లా నిండిన ఆనంద తరంగాలు .....'

వదిన ఏం చెబుతోందో ఒక్క ముక్క నాకర్థంకాలేదు. నాకు అర్థమయిందల్లా ఆమె చెప్పినది వినడమే .....

'సీతా .... నేనూ నీలాంటి ఆడదాన్నే .... అభిమానం అనేది ఎలాటిదో అసూయపడవలసింది నిజంగా దేన్ని చూసో .... నాకు ఇవాళే అర్థమయింది .... పూర్వ సంస్కారానికి అగ్నిసంస్కారం చెయ్యకుండా పెద్దవాళ్ళు చెప్పినట్టు విని .... గుట్టుగా కాపురం చేసుకునే వెర్రిబాగుల ఇల్లాలు నువ్వు ..... కాని ప్రేమకు నోచుకోని మరొక ఆడది నిన్ను ప్రతినిత్యం అసూయతో ద్వేషిస్తోందని నీకు తెలుసా?

'సీతా .... నువ్వు కాపురానికి వచ్చిన కొత్తలో... ఒకరోజున .... అన్నయ్య నిన్ను గట్టిగా కౌగలించుకుని ముద్దు పెట్టుకోడం .... అక్కడికి ఎందుకో వచ్చిన నేను చూస్తే .... మీరు సిగ్గుపడి విడిపోయారు జ్ఞాపకముందా? .... నీకంటె నేను ఎంత పెద్దదాన్నని! మహా ఉంటే ఐదారేళ్ళు ఎక్కువ ఉంటాయేమో అంతేకదూ! .... ఆ దృశ్యం చూసిందగ్గర్నుంచీ నాకు మతి పోయింది. నా దురదృష్టం అంతా నీమీద అసూయగా మారింది! అన్నయ్య నిరంకుశత్వం ముందు ఒక్క మాట బదులు చెప్పక పనులు చేసుకుపోయే నీ గృహిణీత్వం నన్ను మెప్పించినా 'నాకు లేనిది దీనికెందు కుండాలి?' అనే ఈర్ష్యను జయించలేకపోయేదాన్ని. మీరు కలిసి ఉంటే చాలు నా ఒళ్ళంతా మంటలు రేగేవి .... కాని, నీలాగే నేనూ తక్కువ మాటలదాన్ని....పైకి తేలేదాన్నికాను.

'కాని సీతా, ఈనాడు నాకు నిజంగా తెలిసింది .... నిజంగా నేను కోల్పోయిం దేమిటో .... నేను అసూయ పడవలసింది దేన్ని చూసో కూడా ఇవాళే అర్థమయింది .... ఆకాశం కన్న విశాలమైనదీ, సముద్రం కంటె లోతైందీ ఏమిటో కూడా నాకివాళే తెలిసింది. చంద్రకాంతపు పువ్వులు సాయంకాలం గాని వికసించవు. మామిడి పళ్ళు వేసవికాలంగానే ఫలించవు. కానీ, కాలాతీతమైనది ప్రపంచంలో ఒక్కటే ఒక్కటి ఉంది .... అది కరుణాత్మురాలైన కన్నతల్లి అభిమాన రసం!

'ఇప్పుడే ధన్యురాలైన నీ పిల్లల్ని పేరు పేరు వరుసనా పిలిచి చెబుతాను.

'ఇది చిన్న అనుభవమే కావచ్చు, కాని, దీని కోసం మీ తల్లి ప్రాణం తల్లడిల్లిపోయింది. తెలుసా? మిమ్మల్ని పెంచి పెద్దవాళ్ళని చేసేలోగా మీ అమ్మకి ఇలాంటి బెంగలూ, భయాలూ, ఆందోళనలూ, గండాలు ఎన్నో, ఎరుగుదురా?

'తీర్చలేనిది ప్రపంచంలో ఒకటే ఒకటి ఉంది, తెలును కదూ'!

* * *

వదిన వెర్రి మొర్రి కబుర్లతో భళ్ళున తెల్లారిపోయింది. నేను ఆ రోజుకి వెళ్ళలేదు, తర్వాత వెళ్ళక్కర్లేకుండానే సుబ్బన్న, జ్వరం క్రమక్రమంగా తగ్గిపోయింది. నేను భయపడినవి ఏవీ జరక్కుండానే పిల్లాడికి రెండు పత్యాలు ఒంటబట్టేక వరహాలమ్మగారి కుటుంబం వెళ్ళిపోయింది. ఆ అనుభవం కూడా క్రమక్రమంగా నా స్మృతిపథంలోంచి వెళ్ళిపోయింది. ఇంత చిన్న విషయానికి నేను ఇంతగా ఆందోళన పడడం సహజమో, అసహజమో నాకు తెలీదు గాని, వదిన అతిశయోక్తులు మాత్రం నన్ను ఊపిరాడ నివ్వలేదు. ఏం చెప్పను, ఏళ్ళు నైజమే అంత, మహ చోద్యపు మనుషులు! ★

పలుకురాయి

పి. ధనంజయరావు

కలికెడి గలుకుల ప్రతిగ మార్పలుకు — పలుకు!
పృథివిపై బడునాట పొలిజేరు దనుక — గనుక!
ఛాయలై వెన్నంటు శత్రులారుగురు — ఆరుగురు!
గలరంచు వెత జెందగంటె నిన్నొకడ — ఒకడ!
ఆత్మలో నాత్మనై యార్తి మొందయ్యొ — అయ్యొ!!
మనిషిలో మనిషినై మది గందువనట — అవునట!
కాయ మొక్కండయ్యు మనసులు రెండు — సర్లెండు
నిర్ణిశమగు కొండ నెఱియ నీవంను — గలను!
నిశ్శబ్ద నిబడంపు నెమ్మదింగోరి — ఓరి!
ఇచటనే జేరితి వెవరిదాపలుకు! — నాపలుకు!
నేస్తమా వేగేమి? నీమని కదెచట? — ఎచట!
హాహాంహా హాహ్వాహా!, అహ్వాహ్వాఆహా! — అహ్వాహ ఆహ్వా!
హాంహాహ్వాహాహాహాహ్వాహా హాహాహ్వాహాఓహా
-ఓహాహాఓహా
నన్ను వెంటాడెదే న్యాయమాయిద్ది! — మా(య)ఇది! !!